


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024




# జగన్ గుంపు నుంచి రాయలసీమను రక్షించకపోతే... బిడ్డలకు భవిష్యత్తు ఉండదు

* ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పక్క రాష్ట్రాలకు వలస పోవాల్సిందే
* కొన్ని కుటుంబాల కబంధ హస్తాల్లో రాయలసీమ నలిగిపోతోంది
* సంఖ్యాబలం ఉన్న కులాల్లో ఐక్యత రాకపోతే జగన్ మనుషులకు ఊడిగం చేయాల్సిందే
* పింక్ డైమండ్ పై శ్రీ రమణ దీక్షితులు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదు?
* అన్యాయంపై మాట్లాడకపోతే మనల్ని ఎవరూ బాగుచేయలేరు
* జనసేన పార్టీ సిబ్బంది నివాసాలపై పోలీస్ సోదాలు అప్రజాస్వామికం
* తప్పు చేసిన అధికారులకు శిక్ష తప్పదు
* చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు పార్టీలో చేరిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్




శతఘ్ని న్యూస్: 'రాయలసీమ కొంతమంది వ్యక్తులు, కుటుంబాల కబంధ హస్తాల్లో నలిగిపోతోంది. ఎర్రచందన స్మగ్లర్లు, శ్రీవారి సొత్తు కాజేసేవాళ్లు నాయకులుగా చెలామణి అవుతున్నారు. ఇలాంటి గుంపుల నుంచి రాయలసీమను రక్షించుకోకపోతే మన బిడ్డలకు భవిష్యత్తు ఉండద'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. మనందరం కలసికట్టుగా పోరాటం చేయకపోతే మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని, అలా జరిగితే రాయలసీమ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పక్క రాష్ట్రాలకు, పక్క దేశాలకు వలసలు పోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని హెచ్చరించారు. చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు గారు తన అనుచరులతో కలసి గురువారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "రాయలసీమ అంటే చదువుల నేల. చక్కటి పంటలు పండే ప్రాంతం. అలాంటి ప్రాంతం నేడు కొంతమంది వ్యక్తుల కబంధ హస్తాల్లో బందీ అయింది. రాయలసీమలో సంఖ్యా బలం ఉన్న కులాలు చాలా ఉన్నాయి. అయినా వైసీపీ నాయకులకు భయపడుతున్నాం అంటే దానికి కారణం మనలో ఐక్యత లేకపోవడమే. మనం ఇలానే కొనసాగితే జీవితాంతం జగన్ మనుషులకు ఊడిగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితి 2024కు మారాలి.

## * పోరాటం చేస్తే కదిలి వస్తారు

2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయి మంగళగిరి పార్టీ ఆఫీసులో కూర్చున్న నన్ను కలవడానికి కర్నూలు నుంచి సుగాలి ప్రీతి తల్లి వచ్చింది. అన్నా... రాయలసీమలో బలమున్నోడిదే రాజ్యం. సామాన్యులు బతికే పరిస్థితులు లేవు. నా బిడ్డను అత్యాచారం చేసి హత్య చేశారు. అడిగే దిక్కు లేదు. పోలీసులు కేసు తీసుకోవడం లేదని కన్నీరు పెట్టుకుంది. నువ్వు వస్తే మాకు న్యాయం జరుగుతుందని వేడుకుంది. రెండు చోట్లా ఓడిపోయిన నేను వస్తే ఏం జరుగుతుంది అనుకున్నాను. కొన్ని రోజుల తర్వాత కర్నూలు వెళ్తే.. లక్షలాది మంది యువత తరలివచ్చారు. అంటే సీమలో పోరాటం చేస్తే జనం కదిలివస్తారు. అలాగే కొట్టే సాయి అనే జన సైనికుడిపై పోలీస్ అధికారిణి అకారణంగా చేయి చేసుకుందని తెలిసి వెంటనే తిరుపతి వచ్చి అండగా నిలబడ్డాను. రేషన్ కోసం ప్రశ్నిస్తే మా ఇళ్లు కాల్చేశారని తిరుపతిలో ఒక యువకుడు నా దృష్టికి తీసుకొచ్చాడు. దానికి సంబంధించిన ఎఫ్.ఐ.ఆర్. కాపీని అందించాడు. ఇలాంటి ఎన్నో విషయాలు పోలీసులు కేసు నమోదు చేయకముందే మా దగ్గరకు వస్తాయి. 2008కు ముందు రాయలసీమలో తెగింపు చూశాను. ఇప్పుడు భయపడే స్థాయికి వెళ్లిపోయారు. అయితే జగన్ గుర్తు పెట్టుకోవాల్సింది ఇది 2009 కాదు 2024. నేను రౌడీయిజం, గుండాయిజం, దాష్టీకాలకు భయపడే వ్యక్తిని కాదు. మనల్ని తన్ని తగలేస్తే.. మనం కూడా తన్ని తగలేయాలి. తొడగొట్టడాలు నాకు తెలీదు. అవి సినిమాల్లోనే బాగుంటాయి. మీరు కొడితేనే రక్తం వస్తుందా..? మేం కొడితే రక్తం రాదా..? మేం కొడితే కాళ్లు.. కీళ్లు విరగవా..? ఊర కుక్కలను కుందేలు తరిమిన నేల రాయలసీమ. అలాంటి ప్రాంతం కొందరి కబంధ హస్తాల్లో ఉండిపోయింది.

## * పదవి మాది... పెత్తనం మీదా?

2008 నుంచి శ్రీ ఆరణి శ్రీనివాస్ గారు తెలుసు. అప్పటి రాజకీయ ప్రస్థానంలో మనతోపాటు కలసి నడిచిన వ్యక్తి ఆయన. దురదృష్టవశాత్తు అప్పట్లో కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయిన వ్యక్తి. ఆయన జనసేన పార్టీలోకి రావడం సొంతింటికి చేరడం లాంటింది. ఈ మధ్య ఆయన కలసినప్పుడు – ఎలక్షన్ ముందు వచ్చారు ఎటువంటి హామీ ఇవ్వలేను అన్నప్పుడు... గతంలో మీతో చేయాలనుకున్న ప్రయాణం ఇప్పుడు చేస్తానని చెప్పారు. అటువంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి పార్టీలోకి రావడం మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వైసీపీ నిజంగానే ప్రజాస్వామ్యబద్ధమైన పార్టీ అయితే ఆ పార్టీ కోసం నిలబడిన వ్యక్తినే ఎందుకు వేధిస్తారు? ఎమ్మెల్యే అయితే కారు ఇస్తాం, గన్ మెన్ ఇస్తాం తప్ప నిర్ణయాలు తీసుకునే అధికారం ఇవ్వమని అంటున్నారు. ఇంతకాడికి అధికారం ఎందుకు..?

## * పింక్ డైమండ్ పై ఇప్పుడెందుకు మాట్లాడటం లేదు?

పుష్ప, కె.జి.ఎఫ్. సినిమాలు చూడటానికి బాగుంటాయి. అవన్నీ కల్పిత గాథలు. ఎర్రచందన స్మగ్లర్లు, శ్రీవారి సొత్తు కాజేసే వాళ్లను భుజాల మీద మోయాలంటే ఎలా? తప్పు అయినా ఒప్పు అయినా రాజకీయాల్లో ఒకేలా మాట్లాడాలి. రమణ దీక్షితులు గారు టీడీపీ హయాంలో పింక్ డైమండ్ పోయిందని చెబితే దానిపై మాట్లాడాను. ఇప్పుడు ప్రభుత్వం మారగానే ఆయన సైలెంట్ అయిపోయారు. ఒక అన్యాయం జరిగితే ఎలాంటి పరిస్థితుల్లో అయినా మాట్లాడాలి. అలా చేయకపోతే మనల్ని ఎవరూ బాగుచేయలేరు. వైసీపీ నాయకులు రౌడీయిజానికి రాయలసీమ పెట్టింది పేరులా మార్చేశారు. సీమలో కొంతమంది నాయకులు అయితే మా నియోజకవర్గానికి ఎవరైనా వచ్చి రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోం అన్నట్లు మాట్లాడుతున్నారు. ఇలాంటి వాళ్లను తరిమికొట్టడానికి యువత వ్యూహాలు రచించాలి. అలా చేయకపోతే ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వలసలు వెళ్లే పరిస్థితి దాపురిస్తుంది. వైసీపీ నాయకుడికి సోషల్ మీడియాలో కేజీఎఫ్, పుష్ప స్థాయిలో ఎలివేషన్లు ఇస్తున్నారు. చిన్న సంస్కృత శ్లోకం ఇస్తే చెప్పలేని ఆయన.. పంచ్ డైలాగులు కొడుతున్నారు.

## * సలహాలు ఇచ్చేవాళ్లు వైసీపీలోకి వెళ్లిపోయారు

పవన్ కళ్యాణ్ అక్కడ నిలబడాలి... ఇక్కడ పోటీ చేయాలి అని చెబుతారు. అన్ని సీట్లు తీసుకోవాలి ఇన్ని సీట్లు డిమాండ్ చేయాలని మాట్లాడతారు... చివరకు వైసీపీలోకి వెళ్లిపోతారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో అన్ని పార్టీల కంటే ముందు బీజేపీతో మాట్లాడింది మనమే. ఇది కేవలం స్టీల్ ప్లాంట్ మాత్రమే కాదు తెలుగువారి ఆత్మ గౌరవానికి సంబంధించింది అని గట్టిగా చెప్పగలిగాను. ఈ రోజు మనకు కావాల్సింది అవకాశవాదంగా మాట్లాడే వ్యక్తులు కాదు అండగా నిలబడే వ్యక్తులు. ప్రాణాలకు తెగించి రాజకీయాల్లోకి వచ్చాను. తెలుగుజాతిని కుటుంబం అనుకొని వచ్చాను. ఒక్కసారి అండగా నిలబడండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తాం.

## * తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

పోలీసులు ఎటువంటి సెర్చ్ వారెంట్ లేకుండా జనసేన పార్టీ సిబ్బంది నివసించే అపార్ట్ మెంట్లో చొరబడి సోదాలు చేశారు. వ్యక్తిగత భద్రత సిబ్బంది, మీడియా సిబ్బంది ఉంటారు. వారిపై తప్పుడు కేసులుపెట్టి బెదిరించాలని చూశారు. వైసీపీ నాయకులకు కొమ్ము కాస్తూ అప్రజాస్వామికంగా పోలీసులు వ్యవహరించారు. మీరు చేసిన పని అంత తేలిగ్గా మరిచిపోం. వచ్చేది జనసేన – తెలుగుదేశం ప్రభుత్వమే. మా ప్రభుత్వంలో తప్పు చేసిన వారు ఎంతటి స్థాయి వ్యక్తి అయినా శిక్షిస్తామ"ని అన్నారు.

## * ప్రజల కోసమే శ్రీ పవన్ కళ్యాణ్ తపన : శ్రీ ఆరణి శ్రీనివాసులు

జనసేనలో చేరిన చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ ఆరిణి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ... "జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రతి క్షణం ప్రజల కోసమే తపిస్తారు. దశాబ్ద కాలంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా పార్టీని సమర్థవంతంగా నడుపుతున్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు ఉన్న ఆలోచనలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆయన నాయకత్వంలో నడిచి రాయలసీమలో పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను. వైసీపీ ఎంతోమంది నాయకులను నమ్మించి మోసం చేసింది. నేను కూడా ఆ పార్టీ బాధితుడనే. చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఉండదు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలను అరికట్టడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలిసి నడుస్తాన"ని అన్నారు. శ్రీ ఆరణి శ్రీనివాసులుతోపాటు పార్టీలో చేరినవారిలో వైసీపీ సీనియర్ నాయకులు శ్రీ ఆరణి శివకుమార్, శ్రీ బాలాజీ, కార్పొరేటర్లు శ్రీ శ్రీకాంత్, శ్రీ పూర్ణ, శ్రీ రవి, అడ్వకేట్ శ్రీ రఘురామ్, వైసీపీ నాయకులు శ్రీ గణేష్, శ్రీ పవన్, శ్రీ లోకేష్, శ్రీ ఆరణి జగన్, శ్రీ ఆరణి మదన్ ఉన్నారు.






SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024






## జనసేనానితో భీమవరం నేతల భేటీ

శతఘ్ని న్యూస్: భీమవరం నియోజకవర్గ జనసేన నాయకులు గురువారం సాయంత్రం మంగళగిరిలో పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో సమావేశం అయ్యారు. పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ కొటికలపూడి గోవిందరావు, పిఎసి సభ్యుడు శ్రీ కనకరాజు సూరి, మాజీ ఎమ్మెల్యే శ్రీ అంజిబాబు, పార్టీ పబ్లిసిటీ విభాగం ఛైర్మన్ శ్రీ బన్నీ వాసు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీమతి కారెపల్లి శాంతిప్రియ తదితర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయి

* జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలూ విసిగిపోయారు
* ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సంసిద్ధులై ఉన్నారు
* రాష్ట్ర అభివృద్ధికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వస్తున్నాం
* జనసేన, తెలుగుదేశం పార్టీలను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలి
* తెనాలిలో తెలుగు జన చైతన్య పాదయాత్రలో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: వైసీపీ పాలనలో ప్రజలు ఎంత విసిగిపోయారో తెలుగు జనచైతన్య పాదయాత్ర ద్వారా స్పష్టమైందని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఎప్పుడు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామా అని ప్రజలు వేచిచూస్తున్నారని అన్నారు. తెనాలి పట్టణంలో గురువారం సాయంత్రం నిర్వహించిన తెలుగు జన చైతన్య పాదయాత్ర తొలి రోజు ముగింపు సందర్భంగా స్థానిక మార్కెట్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు జన చైతన్య యాత్రలో భారీ సంఖ్యలో జనసేన, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెనాలి టీడీపీ ఇంఛార్జి శ్రీ ఆలపాటి రాజా, గుంటూరు లోక్ సభ ఉమ్మడి అభ్యర్థి డా. పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ "వైసీపీ పాలనలో అన్ని వర్గాలూ ఎంతో ఇబ్బంది పడ్డాయి. తెనాలి నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడింది. తెనాలి మున్సిపాలిటీ పరిస్థితి అధో గతి పాలయ్యింది. తెనాలి సమగ్ర అభివృద్ధికి పూర్తి స్థాయి ప్రణాళికతో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే యాక్షన్ ప్లాన్ మొదలవుతుంది. తెనాలికి తిరిగి పునర్వైభవం తీసుకువచ్చేందుకు జనసేన, తెలుగుదేశం పార్టీలు కట్టుబడి పని చేస్తాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పూర్తి సమన్వయంతో ముందుకు వెళ్లేలా చొరవ తీసుకుంటాం. రెండు పార్టీలు రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసి పని చేస్తున్నాయి. ఎలాంటి భేషజాలు లేకుండా రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి, సంక్షేమ పంథాలో ప్రజలకు మేలు చేసే బాధ్యత తీసుకుంటాం" అన్నారు.

* జగన్ పాలన సర్వం దోపిడిమయం: డా. పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. "జగన్ పాలనలో జరగని దోపిడి అంటూ లేదు. ఇసుక, మద్యం, సహజ వనరులు ఇలా దేన్నీ వదలకుండా దోచేశారు. ప్రజలకు డబ్బు పంచుతున్నాం అని మభ్యపెట్టి అభివృద్ధిని దూరం చేశారు. ప్రజలకు చెందాల్సిన జాతి సంపదను వైసీపీ నాయకులు ఇష్టానుసారం దోచుకుతిన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైంది. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా ఓ నిర్దిష్ట అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాయి. మాకు ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉండాలని కోరుతున్నాం. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని నిండు మనసుతో ఆశీర్వదించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు శ్రీ బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ గాదె వెంకటేశ్వరరావు, తెనాలి నియోజకవర్గానికి చెందిన జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





## 17వ తేదిన చిలకలూరిపేటలో ఉమ్మడి బహిరంగ సభ

* రాష్ట్రానికి దశ దిశ చూపించేలా సభ... రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు ప్రణాళికను వివరిస్తాం
* గోడలు దూకి, తుపాకీతో బెదిరించి తనిఖీలు చేయాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చింది?
* శ్రీ పవన్ కళ్యాణ్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది, పార్టీ మీడియా సిబ్బంది గదుల్లో అర్ధరాత్రి సోదాలు ఎవరి ప్రోద్బలంతో చేశారు?
* ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు... న్యాయపోరాటం చేస్తాం
* జనసేన – తెలుగుదేశం పార్టీల సోషల్ మీడియా సిబ్బందినీ, సానుభూతిపరులను పోలీసులు వేధిస్తే న్యాయ సహాయం అందించడానికి కాల్ సెంటర్ ఏర్పాటు
* అందరినీ బెదిరించాలని వైసీపీ నాయకుడు చూస్తున్నాడు
* ఉమ్మడి మీడియా సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె.అచ్చెన్నాయుడు

శతఘ్ని న్యూస్: 'అర్ధరాత్రి వేళ గోడలు దూకి వచ్చి, ప్రశ్నించిన వాచ్ మేన్ ను తుపాకీతో బెదిరించి మరీ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత భద్రతా సిబ్బంది, జనసేన పార్టీ మీడియా విభాగం సిబ్బంది నివాసం ఉండే గదులను తనిఖీలు చేయాల్సిన అవసరం పోలీసులకు ఏం వచ్చింది? ఎవరి ఒత్తిడి మేరకు పోలీసులు ఇలాంటి పనులు చేస్తున్నారు..? ఏ కారణం చేత రాత్రి వేళ తనిఖీ చేయాల్సి వచ్చిందో పోలీసులు బయటపెట్టాల'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో బతుకుతున్నామా? లేక నియంత పాలనలో ఉన్నామా అనే అనుమానం కలిగేలా అధికార వైసీపీ చేస్తున్న కుట్రలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. గురువారం ఉదయం మంగళగిరిలోని తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారితో కలసి శ్రీ మనోహర్ గారు మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "వైసీపీలో పని చేసే పైస్థాయి వ్యక్తుల ప్రోద్బలంతోనే శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత భద్రతా సిబ్బంది, మీడియా సిబ్బంది గదుల్లో పోలీసులు అక్రమంగా ప్రవేశించి తనిఖీలు చేశారు. పోలీసులకు ఏం సమాచారం వచ్చిందో? ఎవరు ఏమని ఫిర్యాదు చేశారో బయటపెట్టాలి. సిబ్బంది గది నెంబర్లతో సహా పోలీసులు చెప్పడం వెనుక పెద్ద స్థాయి కుట్ర దాగి ఉంది. దౌర్జన్యంగా పోలీసులు ప్రవర్తించారు. వాచ్ మ్యాన్ ను తుపాకీతో బెదిరించి, గోడలు దూకి అపార్ట్మెంటులోకి ప్రవేశించాల్సిన అవసరం పోలీసులకు ఎందువల్ల వచ్చింది? ఎవరి ఒత్తిడి వల్ల వచ్చింది? 45 నిమిషాలపాటు తనిఖీలు చేసి మీడియాను చూడగానే పోలీసులు ఎందుకు వెనక్కి వెళ్లిపోయారు? ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఘటనను ఖండించాల్సిన అవసరం ఉంది. దీన్ని మేము తీవ్రంగా పరిగణిస్తున్నాం. తగిన విధంగా న్యాయ పోరాటం చేస్తాం. అక్రమంగా సిబ్బంది గదుల్లోకి ప్రవేశించిన పోలీసులపై మేము చట్టపరంగా ఫిర్యాదు చేస్తాం. సోషల్ మీడియా సిబ్బంది ఉండే గదుల్లోని సిస్టమ్స్, హార్డ్ డిస్కుల కోసం చేశారా? మరే ఉద్దేశమైనా ఉందా అనేది వెల్లడించాలి.

* 17వ తేదీన చిలకలూరిపేట సభను విజయవంతం చేద్దాం

ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేట వేదికగా జనసేన – తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా నిర్వహించబోయే సభను జన సైనికులు, వీర మహిళలు విజయవంతం చేద్దాం. సభలో ఉమ్మడి మేనిఫెస్టోతోపాటు భవిష్యత్తులో రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లబోతున్నాము అనేది వివరిస్తాం. ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రణాళిక ఉంటుంది. గతంలో తాడేపల్లిగూడెంలో జరిగిన ఉమ్మడి జెండా సభలో కూడా విధ్వంసం సృష్టించేందుకు వైసీపీ పన్నాగం పన్నింది. ఉమ్మడి సభను ఎట్టి పరిస్థితుల్లో జరగనీయకుండా అడ్డుకోవాలని చివరి వరకు ప్రయత్నం చేశారు. జగన్ కు ఓడిపోతున్నామని అర్థమై అలజడులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. వైసీపీ కుట్రలకు అధికారులు బలి కావొద్దు" అన్నారు.

* రాష్ట్రానికి దశ, దిశ చూపే సభగా చిలకలూరిపేట సభ : శ్రీ అచ్చెన్నాయుడు

ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ "ఈ నెల 17వ తేదీన జరగబోయే ఉమ్మడి సభ రాష్ట్రానికి దశ, దిశ చూపించేలా ఉంటుంది. ఇరు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసి రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు ప్రణాళికను వివరిస్తాం. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా సభలు, సమావేశాలు నిర్వహించే హక్కు ఉంది. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ప్రతిపక్షాలు సభలు నిర్వహించుకుంటే కనీసం ఆర్టీసీ బస్సులు కూడా ఇవ్వడం లేదు. దీనిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. జనసేన పార్టీ సిబ్బంది ఉన్న అపార్టుమెంట్ పై పోలీసులు దాడి చేయడం దుర్మార్గమైన చర్య. తెలుగుదేశం – జనసేన పార్టీ సోషల్ మీడియా సిబ్బందిపై కావాలనే పోలీసులతో దాడులు చేయించాలని చూస్తున్నారు. మాకు మద్దతు తెలిపేవారిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. దీని కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ను ప్రారంభిస్తున్నాం. పోలీసుల నుంచి బెదిరింపులు వస్తే 7306299999 నెంబర్ కు కాల్ చేయండి. మీకు తగిన విధంగా న్యాయ సహాయం అందిస్తాం. ఈ రాష్ట్రంలో తనను వ్యతిరేకించే వారు ఉండకూడదని ఈ ముఖ్యమంత్రి భావిస్తున్నారు. త్వరలోనే అతనికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పనున్నారు" అన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024








## జెండా ఆవిష్కరణ , నూతన పార్టీ కార్యలయం ప్రారంభం మరియు వీధిలైట్ల స్విచ్ ఆన్ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం పెద ఇర్లపాడు గ్రామంలో జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు శ్రీ మాదాసు రమేష్ గారి ఆధ్వర్యంలో పెద ఇర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ, నూతన పార్టీ కార్యలయం ప్రారంభం మరియు వీధిలైట్ల స్విచ్ ఆన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్ గారు మరియు కనిగిరి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ వరికూటి నాగరాజు గారు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ రాయపాటి అరుణ గారు, జిల్లా కార్యదర్శి రహిముల్లా గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రతి యొక్కరు మాదసు రమేష్ గారు తన సొంత గ్రామానికి చేస్తున్న సేవలను కొనియాడారు, ఆయన ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల కార్యాలయం మరియు జెండా ఆవిష్కరణ మరియు పంచాయతీలో అన్ని వీధి దీపాలు సుమారు ఐదు లక్షల రూపాయిలు వెచ్చించి కాంతివంతంగా చేశారు అని పేర్కొన్నారు. ఆ తదుపరి జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ప్రతి ఒక్కరూ జనసెన టీడీపీ కూటమి ని గెలిపించవలసినదిగా కోరారు, ఆ తరువాత కనిగిరి నియోజకవర్గ సమ్వయకర్త వరికూటి నాగరాజు గారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒకరు కష్టపడి పని చేయాల్సిన సమయం ఆన్నమైందన్నారు అదేవిధంగా ప్రతి యొక్కరు ఉమ్మడి అభ్యర్థి గెలుపులో జనసేన కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు, ఆ తదుపరి రాయపాటి అరుణ, జిల్లా కార్యదర్శి రహిముళ్ళ, దొరస్వామి మరియు మండల అధ్యక్షులు రమేశ్ , రాజ, ఏడుకొండలు, ప్రవీణ్ , రాజు మరియు వెంకట్రావు సభను ఉద్దశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు, పి.సి.పల్లి మండల జనసైనికులు మరియు పెద ఇర్లపాడు జన సైనికులు పాల్గొన్నారు.

## జనసేన సిబ్బంది నివాసంలోకి ప్రవేశించిన పోలీసులపై ఫిర్యాదు

* మంగళగిరి టౌన్ సీఐ, సిబ్బంది తీరుపై మంగళగిరి నార్త్ డివిజన్ డీఎస్పీకి ఫిర్యాదు




శతఘ్ని న్యూస్: బుధవారం అర్ధరాత్రి మంగళగిరి పరిధిలోని ఆత్మకూరులో జనసేన పార్టీ సెక్యూరిటీ, మీడియా సిబ్బంది నివసిస్తున్న అపార్ట్ మెంట్లోకి పోలీసులు ప్రవేశించి సోదాల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడంపై గురువారం సాయంత్రం మంగళగిరి నార్త్ డివిజన్ డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. పార్టీ భద్రత ఉద్యోగి శ్రీ కిర్లంపల్లి మణికుమార్ ఈ ఫిర్యాదు పత్రాలను నార్త్ డివిజన్ డిఎస్పీ శ్రీ రవికాంత్ కి అందచేశారు. సోదాల పేరుతో మంగళగిరి టౌన్ సీఐ, ఇతర సిబ్బంది వ్యవహరించిన తీరుపై ఫిర్యాది అందులో పేర్కొన్నారు. పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కప్పెర కోటేశ్వర రావు, గుంటూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు శ్రీ నారెడ్ల హనుమంతరావులు మాట్లాడుతూ "రాత్రి పూట మంగళగిరి పట్టణ సీఐ, ఇద్దరు ఎస్.ఐ.లతోపాటు సివిల్ లో మరికొందరు వచ్చి భయభ్రాంతులకు గురి చేశారు. ఫిర్యాదు స్వీకరించినట్లు అక్నాలెడ్జిమెంట్ ఇచ్చేందుకుగానీ, ఫోటో తీసుకొనేందుకుగాని డీఎస్పీ అంగీకరించ లేదు" అన్నారు. మంగళగిరి టౌన్ జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ మునగపాటి వెంకట మారుతీరావు, చేనేత విభాగం కార్యదర్శి శ్రీ జంజనం వెంకట సాంబశివరావు పాల్గొన్నారు.

## బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: మొగల్తూరు మండలం, కేపీ పాలెం సౌత్ గ్రామం బెల్లపుకొండ వారి మెరక నుండి అల్లంవారి మెరక వరకు "జనంలోకి జనసేన" కార్యక్రమంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి ప్రజలందరూ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపీకృష్ణ, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, వట్టిప్రోలు సతీష్, నిప్పులేటి తారకరామారావు, పులి భుజంగరావు, బెల్లంకొండ నాయుడు, లక్కు బాబీ, గంటా కృష్ణ, అందే దొరబాబు, అందే వెంకటలక్ష్మి, మల్లిపూడి సత్యనారాయణ, అల్లం మెహర్ బాబు, అందే పద్మాజీ రావు, అందే శివ, మల్లిపూడి బాలు మరియు నియోజకవర్గ జనసేన – టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## జనసేన నాయకులతో భేటీ అయిన కావ్య కృష్ణారెడ్డి, అళహరి సుధాకర్





శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: జనసేన – టీడీపి ఆత్మీయ సమావేశం శనివారం 8వ తారీకున సాయంత్రం 3 గంటలకు టీడిపి కర్యాలయములో నిర్వహించుకోబోతున్న సందర్భముగా, జనసేన – టీడీపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి ఇంఛార్జి అళహరి సుధాకర్ తో కలిసి నియోజకవర్గ జనసేన నాయకులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కావలిలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకులు నిర్దేశించిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకునే విధంగా కార్యాచరణ ఏవిధంగా ఉంటుందో అనే అంశాలమీద దిశా నిర్దేశనం చెయ్యడము జరిగింది. ఇరువురు ఇంచార్జీలు రేపు జరగబోయే ఆత్మీయ సమావేశం దిగ్విజయంగా జరిపుకునెలా ప్రణాళిక చేసుకున్నారు. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షుడు పోబ్బా సాయ, అధికార ప్రతినిధి రుషికేశ్, రూరల్ అధ్యక్షుడు గుడిపల్లి వేంకయ్య, అల్లూరు మండల అధ్యక్షుడు కార్తిక్ శర్మ, బోగోలు అధ్యక్షుడు వెంకటేష్ తో పాటు అన్ని మండల నాయకులు, వార్డ్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024







## కనిగిరి నియోజకవర్గం జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం వరికూటి నాగరాజు గారి అధ్యక్షతన శ్రీ షేక్ రియాజ్ గారు ముఖ్య అతిథిగా ఈ సమావేశం జరిగినది



శతఘ్ని న్యూస్: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ షేక్ రియాజ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గ కార్యకర్తలను ఉద్దేశించి దిశానిర్దేశం చేశారు టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి గెల్పించుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది అని పేర్కొన్నారు, అలాగే ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని అన్నారు. ఆ తరువాత కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరకూటి నాగరాజు గారు మాట్లాడుతూ రానున్న 40 రోజుల్లో వైసిపి ప్రభుత్వం కూలిపోతుంది అని పేర్కొన్నారు, అలాగే మన నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో తిరిగి మన టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి గారిని గెలుపులో మన వంతు పూర్తి సహకారం అందించాలని అన్నారు, అదే విధంగా కార్యకర్తలను నుంచి అభిప్రాయాలను తెలుసుకొన్నారు, ఆ తదుపరి ప్రకాశం జిల్లా అధ్యక్షులు మరియు నియోజకవర్గ సమన్వయ కర్త ఆధ్వర్యంలో కనిగిరి మండలంలోని వైసీపీ పార్టీ వీడి జనసేన పార్టీలో 50 కుటుంబాల మంది చేరారు, వీరిని ప్రతహించిన ఇండ్ల రమేష్, శానం ఆంజనేయులు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చిట్టెం ప్రసాద్ గారు, సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మదాసు రమేష్ గారు, జిల్లా కార్యదర్శి రహిముల్ల గారు, సంయుక్త కార్యదర్శి దేగల దొరస్వామి, జిల్లా నాయకులు పిల్లి రాజేష్, ఆళ్ల నారాయణ, కనిగిరి నియోజకవర్గం ఆరు మండలాల అధ్యక్షులు రమేష్, రాజ, ఏడుకొండలు, ప్రవీణ్, రాజు, వెంకట్రావు మరియు ప్రకాశం జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు సునీల్ మరియు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు జన సైనికులు వీర మహిళలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.







## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతుల శ్రీనివాసు



శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలుమండలం చేబ్రోలు గ్రామం హరేరామ ఆలయం ప్రాంగణం నందు గల శ్రీమతి మాతా గోవిందమాత సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము నందు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మాతా గోవిందమాంబల ద్వాదశ కళ్యాణ ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం మహాఅన్నదాన కార్యక్రమానికి శ్రీమతి మాతా గోవిందమాత సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము కమిటి వారి ఆహ్వానం మేరకు సాయిప్రియసేవాసమితి వ్యవస్థాపకాధ్యక్షులు మరియు జనసేన జిల్లాకార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు మహాఅన్నదాన కార్యక్రమానికి హజరయి ముందుగా శ్రీమతి మాతా గోవిందమాత సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము నందు వీర బ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబలను దర్శనం చేసుకుని అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో వడ్డన చేశారు. మహా అన్నదాన కార్యక్రమానికి తన వంతు 2000 రూపాయలను విరాళంగా జ్యోతుల శ్రీనివాసు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన రచనల ద్వారా ప్రతి వ్యక్తికి భవిష్యత్ కాలం గురించి తెలియజేశారని వీరబ్రహ్మేంద్రస్వామి వారు యొక్క బోధనలు మనందరికీ ఆదర్శనీయమని, వీరబ్రహ్మేంద్రస్వామి బోధనలను నేటి కలియుగంలో ఉన్న ప్రతి ఒక్కరూ చదివి వాటిని ఆదర్శంగా తీసుకోంటే మనం ఉత్తమపౌరులుగా, శాంతిగా బ్రతకడానికి అవకాశం ఏర్పడుతుందని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంటా గోపి, కొమ్మొజు వీరబ్రహ్మాచారి, కొత్తపల్లి నాగేశ్వరరావు, కొమ్మొజు రాము, నక్కా ఆనందరావు, గారపాటి దేవుడు, నెల్లిపూడి సురేష్, పెదపూడి వరహాలరావు, గుంటముక్కల ఆనందరావు, వీరవిల్లి వీరబాబు, కొమ్మొజు పెదరాము, గుంటముక్కల నానాజీ, వీరవిల్లి నాగేశ్వరరావు, కొమ్మొజు ప్రసాద్, గుండ్రోజు బాబురావు, నక్కా బాబులు, వీరవిల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024
















## ఢిల్లీలో శ్రీ అమిత్ షా, శ్రీ జేపీ నడ్డా గారితో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, టీడీపీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు..



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024







## అంబేద్కర్ విలువలకు అద్ధం పట్టేలా జనసేన-తెలుగుదేశం పాలన ఉంటుంది

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం, ఉమ్మడి తెలుగుదేశం-జనసేన పార్టీ అభ్యర్థి నెల్లిమర్ల మండలంలోని మల్యాడ పంచాయతీ ఎస్సీ కాలనీలో పర్యటించారు. స్థానికంగా ఉన్నటువంటి దళిత యువత మహిళలతో మాట్లాడుతూ వచ్చేది జనసేన తెలుగుదేశం ప్రభుత్వమేనని, దళితులను హక్కున చేర్చుకునే ప్రభుత్వం మరో మూడు నెలల్లో రాబోతుందని దానికి తప్పకుండా ప్రతి ఒక్కరూ సహకరించి, ఈ దుర్మార్గపు పాలనని ప్రాలద్రోలేలా ప్రతి ఒక్కరు నడుంబిగించాలి అని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలంటే, వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలి అని పిలుపునిచ్చారు. అధికారంలోకొచ్చిన తర్వాత దళితులని విస్మరించే ప్రభుత్వం కాదని, దళితుల హక్కులను పరిరక్షించే ప్రభుత్వమని తెలియజేశారు.

## జనసేన సిబ్బందిని పోలీసులు సోదాలు చేయడంపై భగ్గుమన్న అనుశ్రీ సత్యనారాయణ




శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం, మార్చి 7 : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ఎదుర్కొనే ధైర్యం లేకే జనసేన సిబ్బందిపై ముఖ్యమంత్రి జగన్ పోలీసులను ప్రయోగించారని ఆ పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం రాత్రి మంగళగిరిలో జనసేన సిబ్బంది నివసించే అపార్ట్మెంట్ లో పోలీసులు సోదాలు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పు బట్టారు. ఎటువంటి ఫిర్యాదులు లేకుండానే కేవలం అధికార పార్టీ మెప్పు కోసం జనసేన సిబ్బందిని పోలీసులు భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన పార్టీ రానున్న ఎన్నికల్లో టీడీపీతో కలిసి పోటీ చేయడం వల్ల జగన్ పార్టీకి కాలం చెల్లుతుందని భయపడుతున్న వైసీపీ నాయకులు జనసేన పార్టీ వారిని పోలీసులతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తమ పార్టీలో ఉన్న వారంతా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని వైసీపీ మాదిరి అల్లరి మూకలు ఎవరూ లేరన్నారు. పవన్ పై అభిమానమే జనసైనికులను సహనంతో ఉండేలా చేస్తుందని ప్రభుత్వం కవ్విస్తే జనసైనికులను కట్టడి చేయడం ఎవరితరం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాభీష్టం మేరకు ప్రభుత్వాలు మారుతూ ఉంటాయని పోలీసులు ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజల కోసమే పని చేయాలని హితవు పలికారు. మరో 40 రోజుల్లో జగన్ అండ్ కో పెట్టె బేడా సర్దుకుని రాజకీయ సన్యాసం చేసే రోజులు వస్తాయన్నారు. జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందరి లెక్కలు తేలుస్తామని వైసీపీ నేతలను ఉద్దేశించి అన్నారు.

## పోలీసుల తీరును తీవ్రంగా ఖండించిన దాసరి రాజు

శతఘ్ని న్యూస్: మంగళగిరిలో జనసేన సిబ్బంది నివసించే అపార్ట్మెంట్ లో ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు సోదాలు చేసి భయభ్రాంతులకు గురి చేయడం పట్ల ఇచ్ఛాపురం జనసేన ఇంఛార్జి దాసరి రాజు తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షలో భాగంగానే వైసీపీ ఇలాంటి ఘటనలకు పాల్పడుతోంది అని అన్నారు. తాడేపల్లిగూడెంలో జరిగిన జనసేన-టీడీపీ బహిరంగ సభలో కూడా శ్రీనివాస్ అనే జనసేన పార్టీ వాలంటీర్ పై వైసీపీకి చెందిన కొంతమంది దాడి చేసి గాయపరిచడం వల్ల అతనికి 6 కుట్లు పడ్డాయని, ఆరోజు ఆ సభలో ఉండటం వల్ల వైసీపీ కుట్రలను ప్రత్యక్షంగా చూశానని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా నిర్వహించే బహిరంగ సభల్లో వైసీపీ మరిన్ని కుట్రలు పన్నే అవకాశం ఉందని, ఇలాంటి దాడులకు జనసేన పార్టీ భయపడేది లేదని, అధికారం ఉందని పోలీసుల ద్వారా సామాన్యులను భయభ్రాంతులకు గురిచేసి, మరో మారు ఇలాంటి ఘటనలకు పాల్పడితే జనసేన-టీడీపీ కలిపి ఇక్కడి నుండే తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గం మున్సిపాలిటీ నాయకులు పాల్గొనడం జరిగినది.




## వడ్డవల్లి గ్రామ ప్రభకి బొర్రా రూ.10,116/- విరాళం!



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, జనసేనపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు గత నెలలో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా చేసిన వగ్దానంలో భాగంగా వడ్డవల్లి గ్రామ ప్రభ 153వ వార్షికోత్సవానికి రూపాయలు 10,116/- విరాళం ప్రకటించారు. ఈ మేరకు స్థానిక 15వ వార్డు జనసేనపార్టీ నాయకులు రామిశెట్టి శ్రీనివాసరావు స్థానిక ప్రభ కమిటీ సభ్యులు మంగలపురి ఆదెయ్య, గంటా ఏసుబాబులకి ఈరోజు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, జనసేన పార్టీ పట్టణ నాయకులు అంపిరాయని రాజశేఖర్, కొటికలపూడి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బొర్రాకి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మీరు పోలీసులా వైసీపీ కార్యకర్తలా?: ఆళ్ళ హరి




శతఘ్ని న్యూస్: గుంటూరు, ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన పోలీసులు వైసీపీ నేతల చేతిలో కీలుబొమ్మలా మారిపోవడం సిగ్గుచేటని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి తాము పోలీసులమన్న గురుతర బాధ్యతలను మరచి పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలో ఉంటున్న జనసేన సిబ్బందిపై బుధవారం అర్ధరాత్రి పోలీసులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సోదాలు నిర్వహించడంపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసులు ప్రజలు కట్టే పన్నుల్లోంచి జీతాలు తీసుకుంటున్నారని, వైసీపీ నేతల అవినీతి సంపాదనలో కాదన్న విషయాన్ని పోలీసులు మరచిపోతున్నారని విమర్శించారు. ఒకవైపు తాడేపల్లిగూడెం సభ విజయవంతం అవ్వటం, జయహో బీసీ బహిరంగ సభకు ఊహించని మద్దతు లభించటంతో ఒక్కసారిగా తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదిలాయన్నారు. ఓటమి కళ్ళ ముందు కదలాడుతుండటంతో వైసీపీ నేతలు మతిభ్రమించి వికృతంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. పోలీసులను అడ్డుపెట్టుకుని జనసేన పార్టీ శ్రేణుల్ని భయపెట్టాలనుకోవటం పిచ్చి భ్రమ అని అన్నారు. వైసీపీ దురాగతాలపై గత ఐదేళ్లుగా జనసేన అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఇన్నేళ్ల తమ పోరాటంలో ఒక్క జనసైనికుడి కంట్లో కానీ ఒక్క వీర మహిళ కంట్లో కానీ భయం ఛాయ కనపడిందా అని వైసీపీ నేతల్ని ప్రశ్నించారు. సిద్ధం సిద్ధం అంటూ చొక్కా మడతాబెట్టింది ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడటానికా అంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ ఎలాంటి యుద్ధం కావాలని కోరుకుంటే అలాంటి యుద్ధం ఇవ్వటానికి జనసేన సదా సిద్ధంగా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. జనసేన సిబ్బందిపై సోదాలు నిర్వహించిన పోలీసులపై వెంటనే జిల్లా ఎస్పీ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆళ్ళ హరి కోరారు. విలేకరుల సమావేశంలో గడ్డం రోశయ్య, సయ్యద్ షర్ఫుద్దీన్, పులిగడ్డ గోపి, ఆకుల మల్లి తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరికలు





శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అంకారెడ్డి రాజా శేషు నాయకత్వంలో కోటనందూరు గ్రామ నాయకులు అల్లు రాజు బాబు అధ్యక్షతన కోటనందూరు యువత జనసేన పార్టీలో చేరడం జరిగింది. తుని నియోజకవర్గ నాయకులు అంకారెడ్డి రాజా శేషు వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024


## కొట్టే వారి ప్రచార రథాలు – జనసేన విజయ రథాలు



శతఘ్ని న్యూస్: తిరుపతి, రాష్ట్రంలో జనసేన–టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం తథ్యమన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. గురువారం ఆయన అలిపిరి వద్ద జనసేన ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన బలోపేతానికి, పార్టీ విజయానికి ఎన్నారై కొట్టే ఉదయ భాస్కర్ తన సొంత నిధులతో 30 ప్రచారరథాలను అందజేయడం అభినందనీయమన్నారు. తిరుపతి నియోజకవర్గంలో ఆ దేవ దేవుడు శ్రీ కలియుగ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత జనసేన విజయాడంకా మోగాలని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్టం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరుపన రాష్ట్ర ప్రజల తరుపున జనసేన నాయకుల తరుపున వారికి ధన్యవాదములు తెలియచేశారు. రాష్ట్రంలో జరిగే పార్టీ ప్రచారంలో మొత్తం విజయ రథాల నిర్వహణ వెంకట్రావు చూసుకుంటారన్నారు. జనసేన పోటీ చేసే ప్రతిచోటా ఈ ప్రచార విజయ రథాలను ఇచ్చి వారి విజయానికి తోడ్పడుతున్న కొట్టే ఉదయ భాస్కర్ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీలో చేరుతున్న శుభసందర్భంలో వారికి ఆహ్వానం మనస్పూర్తిగా పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, జిల్లా కార్యదర్శులు ఆనంద్, బీగల అరుణ, బాటసారి, చిత్తూరు జిల్లా ప్రచార నిర్వవాహన కమిటీ సభ్యులు దినేష్ జైన్, తిరుపతి నగర్ కమిటీ నాయకులు రవి, శిరీష హేమంత్, నవీన్, పురుషోత్తం, పురుషోత్తం రాయల్, సాయి, రూరల్ నాయకులు మనోజ్ కుమార్, గౌస్ బాషా, జనసైనికులు మోహిత్, బాలాజీ, ఇంద్ర వీరమహిళలు మధులత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన-తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే గెలుపు తద్యం



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలంలోని సంతారి, రాప, మత్యపురం, ఓల్డా పంచాయితీల గ్రామాల్లో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి దొన్నుదొర పర్యటించారు. పర్యటన భాగంగా జనసేన పార్టీ హుకుంపేట మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర ప్రజలకు, రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రజలు అందరూ ఈ ప్రభుత్వాన్ని ఇపుడు గద్దె దించాలని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈసారి రాబోయేది జనసేన–తెలుగుదేశం పార్టీలు కలిసి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని సివేరి దొన్నుదొర గెలుపు తద్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సభ్యులు పరదాని సురేష్, జన్ని లింగన్న, సోభ అర్జున్, సోభ రాంబాబు దొర,రాంబాబు సురకత్తి, పాంగి నరసింగరావు, ప్రసాద్,మురళి, ఈశ్వర్ మరియు అదిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తులసీరావు, మాజీ జెడ్పీటీసీ సుబ్బారావు, వెంకటరమణ రాజు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా: డాక్టర్ కందుల

శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణం, జర్నలిస్టులు తన కుటుంబ సభ్యులు వంటి వారని వారికి ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. కొంతకాలంగా ఎవస్క్యులర్ నెక్రాసిస్ (ఆర్థో) వ్యాధితో బాధపడుతున్న వి టెలి న్యూస్ ఛానల్ రిపోర్టర్ నడిపిల్లి మోహన్ కృష్ణకు వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ వి టెలి న్యూస్ ఛానల్ రిపోర్టర్ నడిపిల్లి మోహన్ కృష్ణకు వైద్య ఖర్చుల నిమిత్తం సహ జర్నలిస్టులు తనకు సమాచారం ఇచ్చిన వెంటనే తాను వెంటనే స్పందించి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించినట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు తనువుంటే సహాయంగా తన ప్రకటించిన నగదు మొత్తాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. నిత్యం పని ఒత్తిడితో పనిచేసే జర్నలిస్టులు పలువురు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. ఏదైనాప్పటికీ ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని సూచించారు. మోహనకృష్ణ కు పూర్తి వైద్య ఖర్చులకయ్యే నగదు నిమిత్తం సహ జర్నలిస్టులు చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి టెలి న్యూస్ ఛానల్ రిపోర్టర్ నడిపిల్లి మోహన్ కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు ఈరోతి ఈశ్వరరావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, మహేష్, దిలీప్ పాల్గొన్నారు.



## నారా భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం, నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాకు విచ్చేసిన నార భువనేశ్వరిని అనంతపురం నగరంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రాక్షస పాలన అంతమయ్యే కాలం దగ్గరలోనే ఉందని జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని భువనేశ్వరి తెలియజేసారన్నారు.

## ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టు: పెండ్యాల శ్రీలత

శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 47వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 27వ డివిజన్ పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై నివిజన్ సమస్యలు తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలన కాలంలో పోలిస్ వ్యవస్త జగన్ రెడ్డి కనుసన్నల్లో నడుస్తూ వైకాపాకి బి టీమ్ గా వ్యవహరిస్తుందని అందుకు నిదర్శనమే బుధవారం అర్ధరాత్రి జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిబ్బంది జనసేన మీడియా సిబ్బంది నివసించే గదులలోకి వెళ్లి అక్కడ ఉన్న వాచ్ మెన్ ను పోలీస్ లు గన్నుతో బెదిరించి అందరినీ భయభ్రాంతులకు గురిచేసి వారి గదులలోకి వెళ్లి ఎటువంటి ఆధారాలు చూపకుండా తనిఖీలు చేయడం ఎంతవరకు సబబు కాదని ఈ సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా లేక నియంత పాలనలో ఉన్నామో అర్ధం కావడం లేదని పోలీసులు వైకాపా నాయకులకు కొమ్ము కాస్తూ వారు చెప్పినట్లు వ్యవహరించడం ఎంతవరకు కరెక్ట్ ఒకసారి పోలిస్ యంత్రాంగం కూడా ఆలోచించుకోవాలని, ఈ సమస్య నిన్న ఒక్కటిదే కాదు రాష్టం మొత్తం ఎక్కడచూసిన పోలీస్ వ్యవస్థ వైకాపాను అనుకరిస్తూ పనిచేస్తుంది. ఈ విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డివిజన్ నాయకుడు తాతయ్య, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, వీర మహిళలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024






## జనసేన విజయ యాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్ 72వ రోజు

**శ్రీకాళహస్తి మార్పు కోసం జనసేన కి ఒక్క అవకాశం ఇవ్వండి!!**

**గ్లాసు గుర్తుకి ఓటు వేయండి!!**

**జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా**

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో "జనసేన విజయ యాత్ర– ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్" 72వ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రేణిగుంట మండలం, అనాసం పల్లి గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ గారిని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటా గారిని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తు కి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వాకాటి బాలాజీ, పట్టణ అధ్యక్షులు భాగ్య లక్ష్మి, నాయకులు నగరం భాస్కర బాబు, అనురాధ, లోకేష్, తిలక్, త్యాగరాజు, శ్రీనివాసులు, మురళి, జయలలిత, జ్యోతి కుమార్, బసవ పున్నయ్య, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా!- అమిలినేని



శతఘ్నిన్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా అని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని గోళ్ళ పంచాయతీ పరిధిలోని శీబావి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి తనను గెలిపిస్తే గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని అన్నారు. మీలో ఒకడిగా.. మీ బిడ్డ గా.. అన్నగా తమ్ముడిగా ఉంటా అన్నారు. వైసీపీ వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు అని అన్నారు. 114 చెరువులకు నీరందిస్తామని హామీ ఇచ్చారు. కర్ణాటక ప్రాంతానికి వలసలు వెళ్ళకుండా పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయేది జనసేన టిడిపి ప్రభుత్వం అని ప్రజలకు మంచి పరిపాలన అందిస్తామని రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారు అని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కళ్యాణదుర్గం ఇన్చార్జి బాల్యం రాజేష్ జనసేన వీర మహిళలు షేక్ తార మమత జనసేన నాయకులు వంశీ కాంతా రాజ్ జయకృష్ణ ఆంజనేయులు జాకీర్ రాయుడు అనిల్ గురుమూర్తి టిడిపి నాయకులు కార్యకర్తలు మొదలైన జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## జనసేన పార్టీలో చేరిన జంగాలపల్లి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం పవన్ కళ్యాణ్ సమక్షంలో చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు వై సీపీ పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. తిరుపతి లో ఎమ్మెల్యే టికెట్ ఇస్తే జంగాలపల్లి శ్రీనివాసులు గారిని మేము మెజారిటీ తో గెలిపించుకుంటాము, రాయలసీమలో జెఎంసి శ్రీనివాసులు గారిని ఒక బలమైన నాయకుడిగా చేస్తామని మరియు తిరుపతి ప్రజలు మాకు ఆయన వస్తేనే మాకు న్యాయం జరుగుతుందని కోరుకుంటున్నారని రమేష్ బాబు మారసాని జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు జనసేన పార్టీ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు తెలిపారు. వీరంతా శుక్రవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జంగాలపల్లి శ్రీనివాసులు ని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## జనసేన నాయకుడు అతికారి కృష్ణ సహకారంతో అంగన్వాడి స్కూల్లో వెలుగులు



శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం: సిద్దవటం గ్రామం అంగన్వాడి స్కూల్లో గత 15 సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేక కనీసం లైట్ కూడా లేకుండా ఇబ్బంది ఎదుర్కొంటున్న సమస్యను గూర్చి పాఠశాల నూతన టీచర్ అతికారి కృష్ణ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి అంగన్వాడి స్కూల్ కి అతికారి కృష్ణ 30000 రూపాయల ఆర్థిక సహకారం చేసి విద్యుత్ సౌకర్యంతో పాటు ఫ్యాన్లు లైట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కొట్టే, రాజేష్ అధికార ప్రతినిధులు బీగాల సుబ్రహ్మణ్యం, పసుపులేటి కళ్యాణ్, జనసేన నాయకులు ఆవుల విశ్వనాథ్, పోలిశెట్టి మధు, మోడం నవీన్, పసుపులేటి సాయి, పవన్, తేజ, దుర్గాప్రసాద్, అల్లం సాయి, ఆవుల హరీష్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే మంగళగిరి జనసేన కార్యాలయ సిబ్బంది ఇళ్లల్లో తనిఖీలు



శతఘ్ని న్యూస్: కదిరి: జగన్ రెడ్డికి అన్నీ వ్యతిరేక దిశల్లో జరుగుతున్నాయి. ఒక పక్క జగన్ అన్న వదిలిన బాణం షర్మిల పోటు, సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి గొడ్డలి పోటు కేసు, తెలుగు దేశం, జనసేన పార్టీకి పొత్తు, ప్రజల్లో వస్తున్న వ్యతిరేక, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సర్వేల్లో ఓటమి పాలు అవుతున్నాం అనే మానసిక ఒత్తిడిలో అసహనంతో ఏం చెయ్యాలో దిక్కు తోచక నిన్నటి రోజు ఈ జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రజా స్వామ్యం అపహాస్యం అయ్యే విధంగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉన్న సిబ్బందిని విచారించడం, వ్యక్తిగత గదుల వివరాలు సేకరించడం వంటి హేయమైన చర్యకు పాల్పడ్డాడు. అయ్యా..!! జగన్ రెడ్డి నువ్వు ఆకస్మిక తనిఖీలు చెయ్యాల్సింది జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో కాదు మీ సొంత పార్టీ ఎమ్మెల్యేలపై, మంత్రులపై, ఎంపీలపై ఎందుకంటే దాదాపుగా మీరు ప్రకటించిన సీట్లల్లో 150 మందికి పైగా గుండాలు, రౌడీలు, ఎర్ర చందనం దొంగలు, గంజాయి స్మగ్లర్లు, హంతకులు, ఆర్థిక నేరస్థులు ఉన్నారు. నీతో సహా ఏదో జనసేన పార్టీ పై, మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై బురద చల్లాలి అని మీ పెయిడ్ పోలీసు అధికారులను అడ్డం పెట్టుకొని పార్టీ కార్యాలయంలో గంజాయి, కొకైన్, వంటి మత్తు పదార్థాలు మీరే అక్కడి పెట్టేసి జనసేన పార్టీ కార్యాలయం సిబ్బందిని భయభ్రాంతులకు గురి చెయ్యాలనే ఆలోచనలో ఉన్నట్లు ఉన్నారు అది కుదరదు. మా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నట్లుగా నాల్గవ పెళ్ళాం నువ్వే అన్నట్లుగా నీ మానసిక పరిస్థితి చూస్తుంటే జాలి కలుగుతోంది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేవలం 40 రోజుల్లో మీరు ఓడిపోవడం ఖాయమని చర్యకు ప్రతి చర్య తప్పదు ప్రతి దానికి మీరు సమాధానం చెప్పే రోజులు అతి దగ్గరలో ఉన్నాయి. రాబోయేది జనసేన, తెలుగు దేశం ఉమ్మడి ప్రభుత్వమే కావున పోలీసులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగస్తులు రాజకీయ నాయకుల చేతుల్లో బలికాకండి అని జనసేన పార్టీ ఇంచార్జీ భైరవప్రసాద్ గారు పత్రికా ముఖంగా తెలిజేసారు. ఈ మీడియా సమావేశంలో కదిరి పట్టణ అధ్యక్షుడు కాయల చలపతి, ఉపాధ్యక్షులు, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, ప్రధాన కార్యదర్శి వానిల్లి అంజిబాబు, నల్ల చెరువు మండల కన్వీనర్ సాకే రవి కుమార్, పెద్ద గోవిందు రెడ్డెప్ప, అరవింద్, వెంకట రమణ పాల్గొన్నారు.

## మాగుంట రాఘవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కనపర్తి మనోజ్ కుమార్

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, పొన్నలూరు మండలంలో మాగుంట రాఘవరెడ్డి, బెల్లం సత్యనారాయణలను మర్యాదపూర్వకంగా కలిసిన కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, దాదాపుగా 30 నిమిషాల పాటు నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు మరిము ప్రజా సమస్యలు వాటికి పరిష్కార మార్గాలు గురించి రాఘవరెడ్డి మరియు మనోజ్ కుమార్ లు మాట్లాడుకోవడం జరిగింది. కొండపి నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకుడు యువకుడు విద్యావంతుడు మనోజ్ కుమార్ వలన యువతలో నూతన ఉత్సాహం ఏర్పడింది, మార్పు వచ్చింది ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకునే విషయంలో ప్రముఖ కీలకపాత్ర పోషిస్తారు. మాగుంట కుటుంబం మనోజ్ కుమార్ కి అండగా కూడా ఉంటుంది అంటూ రాఘవరెడ్డి తెలియజేశారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024







## పోలీసుల తీరును ఖండించిన ముత్తా శశిధర్

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి, జనసేన పార్టీ కార్యాలయంలో కాకినాడ సిటి ఇంచార్జ్ మరియు పి.ఏ.సి సభ్యులు ముత్తా శశిధర్ ఆధ్వర్యంలో పత్రికావిలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ బుధవారం రాత్రి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయమైన మంగళగిరి ఆఫీసు మరియు స్టాఫ్ క్వార్టర్స్ కి రాష్ట్ర పోలీసులు వెళ్ళి హడావిడిని సృష్టించడం జరిగిందనీ అర్ధరాత్రి 12 గం.కు నిద్రిస్తున్న స్టాఫ్ ని లేపి ఇంటరాగేషన్ పేరుతో వేధించడాన్ని జనసేనపార్టీ తరుపున తీవ్రంగా తాము ఖండిస్తున్నామన్నారు. అసలు అదేమైనా అసాంఘికశక్తులు ఉండే ప్రదేశమా కేవలం మా పార్టీ అధ్యక్ష్యులకి అందుబాటులో ఉండి తమసేవలు నిరంతరం అందచేయడానికి కేటాయించిన వసతి సముదాయమని తెలిసికూడా ఇలా దాడిచేయడం చూస్తుంటే జనసేనపార్టీ పట్ల వాళ్ళు భయంతో ఇలా చేస్తున్నారని ప్రజలకు అర్ధమవుతోందన్నారు. ఆనాడు అర్ధరాత్రి పవన్ కళ్యాణ్ ని రాష్ట్రంలోకి రానివ్వకూడదన్న ఉద్దేశంతో ఆపితే ఆప్రదేశానికి ఎన్ని నిమిషాల్లో జనసైనికులు చేరుకున్నారో ఒక్కసారి గుర్తుచేసుకోమన్నారు. జనసేన శ్రేణులని భయభ్రాంతులకి గురిచేస్తే పార్టీ నిర్వీర్యం అవుతుందన్న భ్రమలో ఉన్నారని కానీ ఇలాంటి చర్యలవల్ల ప్రజలలో వీళ్ళు అభాసుపాలవ్వడం తప్ప జనసైనికులు ఆగేదేలేదని నొక్కివక్కాణించారు. అలాగే జనసేనని ఆపాలని చెప్పి ఎలక్షన్ కమీషంతో సంబంధం లేకుండా ఎలక్షన్ ఆఫీసర్లని వీళ్ళే వేసేసుకుంటున్నారని, ఇదే విషయంపై పిఠాపురంలో చేసినదానిపై తమ పార్టీ ఎలక్షన్ కమీషన్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకి విఘాతం ఏర్పరిచి మళ్ళీ ఎన్నికలలో నెగ్గి వాళ్ళ పాలన తెచ్చుకోవాలన్నది వీళ్ళ ఆలోచన అనీ ఇది వీళ్ళకి అలవాటే అని, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హైదరాబాదులో ఓల్డ్ సిటీలో ఘర్షణల సాకుగా చూపెట్టి ముఖ్యమంత్రి అవ్వాలన్న ప్రయత్నాలు అవి ఎవరుచేసారో ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పుడు అదే రీతిలో ఇక్కడ అమలుచేసే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. ఈ అయిదేళ్ళుగా పోలీసులు ఆప్రాంతంలో రైడ్ చేసారని ప్రశ్నించారు. ఏదైనా అంటే కాకినాడలో డ్రగ్స్ విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతుంటే పోలీసులు రైడ్ చేసారా అని అడిగారు. డ్రగ్స్ రాజధానిగా కాకినాడని చేసారు, కాకినాడలో యువతని నిర్వీర్యం చేసారు, మరి ఇక్కడ ఎక్కడా చేయని చర్యలు అక్కడెక్కడో చేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వచ్చే కొద్ది రోజుల తరువాత జనసేనపార్టీ తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, అధికారులు కూడా ఒకటి గుర్తించుకోవాలని కుర్చీ అన్నది శాశ్వతం కాదనీ మీరు కూడా పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై ఈ ఉద్యోగాలు చేపట్టారనీ, మీరు ప్రజలకి సేవ చేయాలనీ ప్రభుత్వానికి కాదని హితవుపలికారు. కాకినాడలో కూడా గత కొంత కాలంగా తాము ప్రజలను చైతన్యపరుస్తూ మేము సిద్ధం అనే కార్యక్రమం, జగనన్న పాపాలు అనే కార్యక్రమాలు చేస్తుంటే ప్రజలు ఆదరిస్తూ తమ మద్దతుని తెలియచేస్తున్నారన్నారు. మొన్న మంగళగిరిలో మా జనసైనికులందరికీ బూత్ స్థాయి శిక్షణా కార్యక్రమం జరిగిందనీ, తాడేపల్లిగూడెం సభకి ఉరికే ఉత్సాహంతో తమ జనసైనికులు పాల్గొన్నారనీ, కాకినాడలో జనసేనపార్టీ బలంగా ఉందనీ, ఇక్కడే కాదు గోదావరి జిల్లాలే కాకుండా రాష్ట్రంలో కూడా చాలా బలంగా ఉందనీ అతికొద్దిరోజులలో పవన్ కళ్యాణ్ ని గెలిపించుకోవడమే కాదు ఆయన నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేసుకుంటామని తెలియచేసారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా శెక్రటరీ అట్ల సత్యన్నారాయణ, సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, నాయకులు శ్రీమన్నారాయణ, మనోహర్ లాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో కుందూరు పద్మా వెంకట్రావు ఆధ్వర్యంలో 25వ డివిజన్ పప్పులమిల్లు ప్రాంతంలో మనకాకినాడ లోనే కావాలి మన నివాసానికి ఇల్లు అందుకు జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ గత పదిరోజులుగా స్థానిక ఎం.ఎల్.ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి బస్సులు వేసి కొంతమంది పేదలని తీసుకెళ్లి పట్టాలిచ్చామని గొప్పగా చెపుతున్నారనీ, ఆ ఇచ్చిన పట్టాల్లో ఉండే అవకాశం ఉందా దానికి రోడ్లు ఉన్నాయా డిసెంబరు 2025కి ఇళ్ళు కడతామని చెపుతున్నారనీ అప్పుడు ఉండబోయే ముఖ్యమంత్రి ఎవరు, అప్పటికి ఉండే ఎం.ఎల్.ఏ ఎవరు, మీ పదవీ కాలం ఇంకొక్క ఇరవై రోజులు కాదా అబద్ధాలు చెప్పి, మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇన్నాళ్ళు ఏమీచేయకుండా ఉండి ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని మళ్ళీ మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఈపాటికి ఇళ్ళు కట్టి పేదలకి అందచేసేవారనీ ఇలా చేయరన్నారు. కాకినాడలో ఉన్నవారికి కాకినాడలో ఇవ్వకుండా ఎక్కడో వేరే గ్రామంలో ఇవ్వడం దారుణం అన్నారు, కాకినాడ ప్రజలకు కాకినాడలోనే ఇళ్ళు కావాలి అది వారి హక్కు అనీ దానికోసం వీరితరుపున జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీలు సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కుందూరు పద్మ, గోవిందు, సిటి ఆర్గనైజింగ్ శెక్రటరీ మద్దు విజయ్, నీలం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్




శతఘ్ని న్యూస్: రాజోలు, మలికిపురం మండల జనసేనపార్టీ అధ్యక్షులు మల్లిపూడి సత్తిబాబు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేనపార్టీ చిరుపవన్ సేవా సమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా గురువారం గొంది దుర్గమ్మగుడి ప్రాంత ప్రజలకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికీ జనసేనపార్టీ ఆద్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగిందని రాజోలు జనసేన్ నాయకులు మరియు జనసేనపార్టీ చిరు పవన్ సేవా సమితి ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభుషణం తెలిపారు.

## జనసేన-టీడీపీ పత్రికా సమావేశం

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తితో కలిసి పాత్రికేయ సమావేశంలో పాల్గొన్న జనసేన-టీడీపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్ధి, జనసేన పార్టీ పిఏసి సభ్యులు పంతం నానాజీ. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, తెలుగుదేశం నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన కార్యాలయ సిబ్బందిపై దాడులు హేయమైన చర్య



శతఘ్ని న్యూస్: ధర్మవరం: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ గురువారం రాత్రి జనసేన పార్టీ కార్యాలయ సిబ్బంది బస చేసే అపార్ట్మెంట్ పై పోలీసులు కారణాలు చెప్పకుండా సోదాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, కేవలం ఓటమిభయంతోనే జగన్ రెడ్డి పోలీసులతో ఈ విధమైన దాడులు చేయించడం హేయమైన చర్యని పోలీసులను అడ్డుపెట్టుకొని దాడులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకుంటాడని వచ్చేది జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం కచ్చితంగా మేము ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అలాగే సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024





## జగన్ మోహన్ రెడ్డి మాయ మాటలు నమ్మవద్దు – కోన తాతారావు




శతఘ్ని న్యూస్: గాజువాక: జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఎన్నికలకు అందరు సన్నాహకం కావాలని పార్టీ శ్రేణులకు జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు మరియు గాజువాక ఇంఛార్జ్ కోన తాతారావు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో రాక్షస ఘనాలు ఉన్న జగన్ ని ఎదుర్కోవాల్సి ఉందని, అందుకే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు టిడిపి తో సమన్వయం అవుతూ ఎన్నికలకు సంసిద్ధం అయ్యారని తెలిపారు. కడప నుంచి వచ్చిన రెడ్లు ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారని, భూ దందాలపై స్వయాన రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాద్ రావు గతవారంలో వాక్యానించిన విషయం వైసిపి పాలన కు అద్దం పడుతుందని తెలియజేశారు. జగన్ పరిపాలన మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని, ద్వాక్రా రుణాల పేరుతో ఖాతాలో ఉండాల్సిన డబ్బులు మాయమౌతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి పాలన లో పేరుకే 33% రిజర్వేషన్లు తప్ప ఎలాంటి అధికారం వాళ్లకు కల్పించలేదని దుయ్య పట్టారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా జనసేన – టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని, అందరు ఎన్నికలకు సంసిద్ధం కావాలని కార్యవర్గానికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, ఫైనాన్షియల్ కమిటి మెంబర్ తిప్పల రమణారెడ్డి, కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి, నాయకులు విందుల వెంకటరమణ, గంధం వెంకటరావు, బలిరెడ్డి నాగేశ్వరావు, రౌతు గోవిందరావు, పోల రౌతు వెంకట రమణ, లంకల మురళి దేవి, మాక షాలిని, లంక లత, సంద్రాన భాస్కర్, చోడిపిల్లి ముసలయ్య, కరణం కనకారావు, కాద శ్రీను, మెడిశెట్టి విజయ్, గొలగాని గోపీచంద్, సిరిసపల్లి కనకరాజు, సాడె రామారావు, భార్గవ్ పాల్గొన్నారు.

## వంచనతో మోసపూరిత హామీలతో కొనసాగిన జగన్ పాలన!



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: వంచనతోనో.. మోసపూరిత హామీలతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన కొనసాగిందని అందుకే మరోసారి మోసపోవటానికి ప్రజలు సిద్ధంగా లేరని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. గురువారం ఆయన మండలంలోని బొప్పూడి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు తరలివెళ్లేందుకు నిర్మించిన టీడీపీ–జనసేన విద్యుత్ ప్రభకు పూజలు నిర్వహించారు. పార్టీ నాయకుల కోలహాలం మధ్య ప్రభతో పాటు కొంత దూరం ప్రయాణించారు. రాష్ట్ర ప్రజలకు, జనసేనికులకు ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్రమైన శివరాత్రి చుట్టూ ఉన్న చీకటిని , సమస్యలన్నింటినీ పోగొట్టి జీవితాలలో సానుకూలతను నింపాలని ఆకాంక్షించారు. చిలకలూరిపేట నియోజకవర్గం ప్రభలకు పెట్టింది పేరని, ఆధ్యాత్మిక శోభతో, ఆనందోత్సవాల మధ్య వేడుకగా కోటప్పకొండకు తరలివెళ్లడం ఆనవాయితీ అని తెలిపారు.

రానున్న ఎన్నికలకు సమాయుత్తం కావాలి టీడీపీ–జనసేన కుటమి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడి, రానున్న ఎన్నికలకు నేటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. జగన్ పాలన కాలంలో అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురయ్యారని వివరించారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత తమ భవిష్యత్తును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఊరించి తీరా ఎన్నికలకు ముందు కేవలం 6వేల పోస్టుల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ జారీ చేయడంతో జగన్ చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం అవుతుందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పథకాలు రద్దు చేసి వారి జీవితాలతో చెలగాటమాడారని, ఉట్టి మాటలతోనే ఐదు సంవత్సరాల కాలం పూర్తిచేసుకోనున్నారని ఆరోపించారు. రానున్నది స్వర్ణపాలన.. రాష్ట్రంలో జగన్ రెడ్డి అవినీతి పాలనను అంతమొందించి టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి ప్రజలకు స్వర్ణమయమైన పాలనను అందించేందుకు ఇరు పార్టీలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు.ప్రతి నాయకుడు, కార్యకర్త పవన్ కళ్యాణ్ అలోచనలు, ఆశయాలను ప్రజల్లో తీసుకువెళ్లటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంసిద్ధం కావాలని కోరారు. వైసీపీ దుర్మర్గ పాలన నుంచి ప్రజలను విముక్తి కలిగించటానికి గడిచిన ఐదేళ్ల పాటు శ్రమించిన ప్రతి కార్యకర్త, నాయకులు మరి కొన్ని రోజులు కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోగలమని తెలిపారు.

## 1వ వార్డులో ఉమ్మడి అభ్యర్థి బొనేల విజయచంద్ర పర్యటన




శతఘ్ని న్యూస్: పార్వతీపురం, తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం పార్వతీపురం జగన్నాధపురం 1వ వార్డులో అశేష స్పందన జనవాహిని మధ్య కార్యక్రమం ముందుకు సాగింది. విజయ చంద్రకు ఘన స్వాగతం పలికిన ప్రజలు మహిళలు విజయ తిలకం దిద్ది అడుగడుగునా నీరాజనం పలికారు. విజయ చంద్ర రాకతో ఒక్కసారిగా జగన్నాధపురంలో తెలుగు అక్కా చెల్లెలు అన్నా తమ్ముళ్లలో ఉత్సాహం పెరిగింది. అనంతరం విజయచంద్ర మీడియా వాళ్ళతో మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గం పేదరిక నిర్మూలనే మా ధ్యేయం అని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోనే అందరి బ్రతుకులు మారుతాయి అని అన్నారు. అనంతరం ఇజ్జాడ అప్పలరాజు (1వ వార్డ్ జనసేన కో–ఆర్డినేటర్) మాట్లాడుతూ మా ఉమ్మడి ప్రభుత్వం రాగానే ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాడమే మా లక్ష్యం అని తెలిపారు. అలాగే కొందరు సీనియర్ నాయకులు మాట్లాడుతూ జనసేన – తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చదువుతున్న విద్యార్థులుకు వాళ్లని విద్యావంతులుగా ఉద్యోగులుగా తీర్చిదిద్దే విధంగా ముందుకు అడుగులు వేస్తాం అని ఇరు పార్టీ నాయకులు తెలిపారు. ఈ పర్యటనలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు చందక అనీల్, రెడ్డి కరుణ రాజాన రాంబాబు, నెయ్యిగాపుల సురేష్, సిరిపిరపు గౌరీ, మానేపల్లీ ప్రవీణ్, రేవల దుర్గ, శంభాన కూర్మ, రాగోలు శ్రీను, గేదేలవంశీ కృష్ణ, సాంబాన సాయి, గేదేల మురళీ, చుక్క విజ్ఞేష్, ధవళ గోవిందా, రగోలు ప్రవీణ్, పొట్నూరు చక్రి, గోర్జన అవినాష్, గోర్జన శ్రీను, రగోలు శ్రీను, ఇజ్జడా సాయి, రగోలు రాంబాబు, ఇజ్జడా త్రినాధ, రగోలు జగదీష్, సొంటేన భాస్కరరా రావు, పొట్నూరు మణికంఠ, వంశీ, మహీష్, నవీన్, లోకేష్, నెల్లి దిలీప్, కోటి మరియు పార్వతీపురం తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రామం నాయకులు, మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సర్వేలో టాప్.. కీప్ ఇట్ అప్ అక్కల గాంధీతో నాదెండ్ల మనోహర్




శతఘ్ని న్యూస్: మైలవరం: తెనాలిలోని జనసేన పార్టీ ఆఫీస్ లో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన రావు (గాంధీ) మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ అక్కల గాంధీ గారిని ఉద్దేశించి మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో మీ గురించి ప్రజానాడి తెలుసుకోవటానికి సర్వే నిర్వహించగా, అత్యధిక శాతం ప్రజలు మీకే వోట్ వేశారన్నారు. మైలవరం నియోజకవర్గ స్థానికుడు అవ్వటం, నిత్యం నియోజకవర్గ ప్రజల్లో వుంటూ వారి కష్టాలను, సమస్యలను తెలుసుకుని, ప్రజాసమస్యలపై పోరాడటం లాంటి విషయాలు మీకు కలిసొచ్చాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఎక్కడాకూడ నిరుత్సాహ పడకుండా మైలవరం నియోజకవర్గం లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసుకుంటూ వుండమని సూచనలు యిచ్చారు. ఈ భేటీలో మైలవరం నియోజకవర్గ నాయకులు ఏర్రబోలు నరసింహారావు (జి. కొండూరు మండల అధ్యక్షులు), చిట్టేలు హరీష్, రామిశెట్టి ప్రసాద్, జొన్నకూటి శివ కుమార్ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024


## ఓటమి భయంతో జనసేన కేంద్ర కార్యాలయంపై తనిఖీలు





శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం: వెంకటాచలం మండలం, సర్వేపల్లి గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం నందు గురువారం విలేకరుల సమావేశం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఓటమి భయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బీటలు వాలినట్టుగా ఏదైతే జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి పార్టీ కార్యాలయం నందు విధులు నిర్వహించే సిబ్బంది, వారు నివాసముండే ప్రాంతాలు అన్నిటిని కూడా అకస్మాత్తు తనిఖీలు చేపట్టడం, తుపాకీలతో బెదిరించడాన్ని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఎటువంటి పర్మిషన్ లేకుండా అర్ధరాత్రులు నివాసాలకు వెళ్లి తనిఖీలు చేయడం పై మీ ఉద్దేశం ఏమిటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓటమి భయంతో జనసేన పార్టీ సోషల్ మీడియా విభాగానికి సంబంధించిన వారిపై కావచ్చు అదేవిధంగా సిబ్బందిపై కావచ్చు ఎటువంటి తనిఖీలు చేపట్టడం మీకు అంత మంచిది కాదు ఏదైనా ఉంటే రాజకీయంగానే తెలుసుకోవాలి కానీ పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం పర్దాలను కట్టుకొని ప్రజల్లోకి రావడం రాజకీయ వ్యవస్థకే సిగ్గుచేటు అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగంలో ప్రజల యొక్క హక్కులు విధులు విధానాలని రాజ్యాంగబద్ధంగా పాటించాలి గాని లా అండ్ ఆర్డర్ ని మీరు చెప్పు చేతల్లోకి తీసుకొని పోలీసు వ్యవస్థని ఇలాంటి దుర్మార్గపు చర్యలను చేపట్టే విధంగా వినియోగించడం మీకు సమంజసం కాదు ఇంకో 45 రోజుల్లో వైసిపి ముగింపు 45 రోజులు తర్వాత జనసేన తెలుగుదేశం ప్రజా ప్రభుత్వం ఉదయం తో ఈ రాష్ట్ర అభివృద్ధి సుభిక్షంగా ఉండబోతుంది ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలని చెప్పి మనస్పూర్తిగా గౌరవంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని పినిశెట్టి మల్లికార్జున్ సందూరి శ్రీహరి, రహీం, అక్బర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయ సిబ్బందిపై దాడులు హేయమైన చర్య



శతఘ్ని న్యూస్: పత్తికొండ: మంగళగిరి జనసేన సిబ్బంది నివసించే అపార్ట్మెంట్లో పోలీసులు సోదాలు చేసి మా వాళ్లను భయభ్రాంతులకు గురిచేసినటువంటి పోలీసుల చర్యను పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. పత్తికొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సీజి రాజశేఖర్ మాట్లాడుతూ.. మంగళగిరి ప్రాంతంలో జనసేన పార్టీకి పని చేసే సిబ్బంది నివసించే అపార్ట్ మెంట్లో పోలీసులు సోదాలు చేయడం కక్ష సాధింపు చర్య. వారి గదుల్లోకి వెళ్ళి ఎలాంటి కారణం చెప్పకుండా భయభ్రాంతులకు గురి చేసే విధంగా పోలీసుల వ్యవహార శైలి ఉంది. ఈ తీరు చూస్తే కచ్చితంగా పోలీసులను ఉపయోగించి సిబ్బందిని, తద్వారా జనసేనను వేధించాలనే దురాలోచనతోనే వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది అనిపిస్తోంది. రాత్రి 10 గం.లకు రావాల్సిన అవసరం ఏమిటి? ఏ సమాచారం ఆధారంగా చేసుకొని అక్కడికి వచ్చారో చెప్పాలి. జగన్ రెడ్డి మీరు ఒకటి గుర్తుంచుకోవాలి. మీరు పోలీసు వారి చేత అణిచివేయాలని చేసే ఆలోచన పద్ధతి కాదు, మీకు చేతనైతే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం, మరో 50 రోజులు ఎలక్షన్ రాబోతున్నాయి ప్రజలే తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. కావున మీరు ఓడిపోతారని మీకు తెలిసి పోలీసు వారి చేత భయప్రాంతల గురిచేయడం సిగ్గుచేటు అని తెలియజేశారు. అలాగే పోలీసు వారు కూడా ఒకటి గుర్తుపెట్టుకోవాలి అధికారం ఎవరికి శాశ్వతం కాదు, మీరు నీతి నిజాయితీగా న్యాయం వైపు నిలబడాలి కానీ వైసీపీ చేస్తున్న రాజకీయ కక్ష సాధింపులకు పోలీసులు పావులుగా మారడం అప్రజాస్వామికం. ఈ చర్యలను ప్రతి ప్రజాస్వామికవాది ఖండించాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు గల్లా రామచంద్ర, బెందెల సుధాకర్, ఇస్మాయిల్ వడ్డే వీరేష్ ఎర్రి స్వామి, చాంద్ బాషా ఆమదాల రంగస్వామి, ఎదురింటి రాజశేఖర్, అభిరామ్, అనిల్, కోసి భార్గవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




"జనసేన పార్టీ సిబ్బంది ఉండే అపార్ట్‌మెంట్‌లో మంగళగిరి పోలీసుల సోదాలు, రాజకీయ కక్ష సాధింపులో భాగమే"

## కాకినాడ జనసేన ఆధ్వర్యంలో జగనన్న పాపాలు కార్యక్రమం

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక 33వ డివిజన్ అల్లూరి సీతారామరాజు విగ్రహం సమీపంనందు మరియు 40వ డివిజన్ అధ్యక్షులు అడబాల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వద్ద జగనన్న పాపాలు అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యాకా ధరలు పెంచడంలో ఉన్న శ్రద్ధ పాలనలో చూపించలేదనీ, ఎక్కడ చూసినా అరాచకం, దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రజల ధన, మాన, ఆస్థులకు రక్షణ లేకుండా పోయిందని భయాందోళనలతో బ్రతకాల్సి వస్తోందన్నారు. ఈ అయిదు ఏళ్ళలో ఒక్క నిర్మాణాత్మకమైన పని జరిగింది ఏదన్నా ఉందా అని ప్రశ్నించారు. బతుకు భారమైపోయిందని మధ్యతరగతి వర్గాలు తమ సర్వేలో వాపోతున్నారని తెలిపారు. ఇంక ఈ వై.సి.పి ప్రభుత్వాన్ని భరించే ఓపిక మాకు లేదని దండం పెడుతున్నారన్నారు. ఈప్రాంతాలలో జనసేనపార్టీ శ్రేణులు పర్యటిస్తూ రాబోయే ఎన్నికలలో జనసేనపార్టీ తెలుగుదేశంలకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా సమ్యుక్త కార్యదర్శి బడే క్రిష్ణ, సిటి ఉపాధయక్షుడు అడబాల సత్యన్నారాయణ, సిటి కార్యదర్శులు ఉదయభాస్కర్, ముత్యాల దుర్గాప్రసాద్, సమీర్, రవిశంకర్, నాయకులు శ్రీమన్నారాయణ, దారపు సతీష్, కష్మీర్, నక్కల సతీష్, అగ్రహారపు సతీష్, వంశీ, పి. మధు, అడబాల రాజేంద్ర, అడబాల బాబ్జీ, కొనగళ్ల పరశురాముడు,మేళం త్రినాథ్, సాపిరెడ్డి భాస్కర రావు, వాసిరెడ్డి సుబ్బారావు, వాసిరెడ్డి సత్య కుమార్, వారణాసి రాము, సుంకర సురేష్, మనోహర్లాల్ గుప్తా, నకిలే సతీష్, సాధనాల గంగాధర్(రమేష్), బ్రహ్మజీ, మిరియాల హైమవతి, సుజాత, మరియా, లీల, దీప్తి తదితరులు పాల్గొన్నారు.







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 08 మార్చి 2024





